# "నీలి నీడలు"

—ముదిగొండ ఏకాంబరం

ఒకనాడు—తిరుగుచున్న కాలచక్రంలో ఒకరోజు— వున్నవాడికి నిండు పున్నమిరోజు, లేనివానికి పొట్టనిండు కొన్నచోటు, బిచ్చగాడికి నిద్రరానిచోటు బీదవానికి కడుపునిండనిరోజు, కూలివానికి కఠినపరీక్షరోజు, ఖలంవానికి పొట్టనిండినరోజు, బండివానికి జాలిచూపులరోజు—

అనాడు—బిక్కు బిక్కుమంటున్న హృదయాలు, భయోత్పాత స్పందనాపూరిత రక్తనాడుల శరీరాలు, రెప్పలు వాలిపోతున్న నయనవీక్షణాలు, తిరిగిపోతున్న ప్రేవుల ఉప్పులువారు, ఆరిపోతున్న పెదాల మార్పులలో, వాడిపోతున్న ముఖచ్ఛాయల నీడలలో ఒక్క నయాపైసాకూడా చేజిక్కించుకోలేకపోయి నీరస నిశీథితో నిమ్న హృదయాలలో కుప్పించిన ఆకారాలలో అడుక్కొంటున్న బిచ్చగాళ్ళు కలకలంలో ఘుషుకాలాలవంటి హోరులో నిండివున్నరోజు— నగరానికి మారుమూల నరులుండే చోటనుకోండి! దరిద్రం నడయాడుచోట్లు, సమాజానికి దవ్వులోవున్నట్లు, నాగరికత నవ్వినట్లున్నతావు— అంగళ్ళ బారులు, బిచ్చగాళ్ళ వరుసలు, కూరగాయల కుప్పలు, పండ్లవాళ్ళ బండ్లతో—పూలవాళ్ళు సువాసనల విరజిమ్ము వేళ, నాలుకలు తెరిచిన నోళ్ళతోపారేసిన ఆకులతో కుక్కలు పోట్లాడుట, పూరి కుప్పలన్నీ వాళ్ళప్రక్కనే దాక్కొన్న స్థలం, హోటళ్లు ఖాళీచేయు వేళ, ఆడపిల్లలు కన్నుగీటు వేళ, సంసారులు సరుకులకై, సన్యాసులు గంజాయికై సరసగాళ్ళు ప్రియురాళ్ళకై వ్యభిచారులు వేశ్యలకై, వయసుగాళ్ళు ఓరచూపులకొరకు, వచ్చిపోయే జనంతో క్రిక్కిరిసివున్న ఆ అంగళ్ళ అనంత కోలాహల వేళ, సరసోక్తుల పుప్పొడి వేళ, సంసారుల సాధకబాధకాల సరకులకు, అమ్ముకునే శరీరాల గుసగుసహాసాలతో తిరుగాడు వేళ, బీదవాని చూపులు బిక్కు బిక్కుమంటుంటే, కాబోలివాడు కసాయిచూపులు ప్రసరించు సంధ్యవేళ నెలవడ్డీ కూడా తీర్చుకోలేక నించోనిచూస్తున్న నిరాశ్రయ పాంధుడి అనంత ప్రయాణం లాంటి అయోమయ సమయంలో... ఆవేళ... ఆసమయంలో రిక్షాలరణగొణ బండ్ల బడబడ శబ్దాలు, సైకిళ్ళ కీచుగంటలు, కుక్కల అరుపులు, కోకిలాల పకపకలు, రౌడీగాళ్ళమాట విసురులు, కట్టుకారు ఖాజు హోరులను మించి, నీలజేరాడు చీర గరగరలో బాబ్జీషేర్ అల విసురలను మించినట్టున్న శబ్దంతో దూసుకొచ్చిందొక కారు. నల్లగా నిగలాడుతూ పడగవిప్పిన త్రాచులా నీలాకాశపు నీలిమనుమించి, నిబడాంధకారంలోని ఘోరాన్ని మించినట్లు నిశిరాత్రి నిషారాయని మత్తునుమించి, అననాన్ని అద్దంలో చూచుకోవచ్చునన్నట్లుగావచ్చి నించొన్నదో కారు.

వచ్చి నించొన్నదనుకోరు. ఒక దర్జారాయునిది, డంబాచారునిది, షోకారాయునిది, షోకిలారాయునిది, పూరి పెద్దయో, పూరి సింహాసమో, పురిమిచూస్తున్నట్లుగా, గ్రామం కాదా అన్నట్లు గ్రామసి హోమలను చూచినట్లు విసురుగా కారుతలుపు తీసి దిగాడు— దర్జాను వద్దన్నట్లు, పదవి విడచినట్లు, స్థానాన్ని తప్పినట్లు, త్రోదారి పట్టినట్లు, గర్వం వీడినట్లు— కారుదిగాడు— దేనికోసమో మరి?

దిగింది ఎందుకో అతనికే తెలుసు. అతని హృదయానికే ఎరుక, సరుకుల కోసరమో, సన్యాసి గంజాయకోసమో రౌడీల నాయకుని కోసమో, రసగుల్ల లాంటి రమణికోసమో, రాజ్యాల నేలు రాణికోసమో,—పూలకోసమో, లేక పుప్పొడికోసమో. వాడిపరువంకోసమో ఎండినాకుకై కొట్లాడుకునే కుక్కకోసమో లేక కుక్కను మించిన కొట్లాటలు పెట్టు నక్కలకోసమో... వ్యభిచారి కోసమో లేక అందమైనవేశ్యకోసమో దిగింది దర్జారాయుడు, ధనుర్బాణం లాంటివాడు డబ్బువాడు, పూరి పెద్దవాడు, హృదయం అపుపడనివాడు, వుదరం నింపుకొన్నవాడు, కలిమివాడు కొట్లాటలు పెట్టువాడు కనతం కురిపించువాడు, కాందల వశపరచుకొనేవాడు, కరకుం హృదయంవాడు, కఠిన ఆత్మవాడు—

నిగచ్చాడు ఎందుకో మరి? వెలలేని ఆ బజారు ప్రాంగణానికి, విలువలేని మనుషులకూటమిలోకి, వెలయాలి హృదయంలోకి వచ్చినట్లుగా, వ్యభిచారి వడిలోకొచ్చినట్లు, ఆ మారుమూల నగరవాడలోకి, పూరిలాంటి ఒక వీధిలోకి—

[తరువాయి 15వ పుటలో]

## "నీలి నీడలు"

[ 10వ పుట నుండి ]

దిగిచూస్తున్నాడు— దర్జా చూపులలో, వాడి చూపులలో, ఓరచూపులలో, హృదయం పీడి నట్టుగా. మనస్సు వూగుచుండ, ఓటమి గ్రహించలేక, అంతంచూస్తానన్నట్లు, అంతు తేలుస్తా న అన్ని చూస్తున్నాడు, అందరిని చూస్తున్నాడు— ఆదర్శా రాయుడు.

అయన్ను చూస్తూనే వచ్చాడోక వయసుగాడు. మనిషిలాంటి మనిషి, మనుగడ నేర్చిన మనిషి; మనస్సు, మానవత్వంగల మనిషి—వచ్చి చేతులుకట్టుకొని నిలుచున్నాడు. వాడిపేరు వీరిగాడు. వురిమిచూశాడు వానివైపు. వణికిపోయాడు వాడు.

"క్షమించాల దొరా, అది యింకా నిన్ననే చచ్చిన తండ్రిని మరవలేక వున్నది దొరా..." వీరిగాడి వినయం మాటలు.

"అదంతా నాకనవసరం...సాయంత్రంలోపల అది యింటికి రావాలి..." నిలువెల్లా వణికాడు వాడు. కారు తలుపు తీసికొని స్టీరింగు ముందు కూర్చొని "వీరిగా...లేకపోతే తరువాత జరిగేది తెలుసుగా..." వీరిగాడి మెడ చూసుకొన్నాడు చేతులు తపుడుకొన్నాడు మైకం వచ్చినట్లయింది. కారు వదలిన దుమ్ములో వీరిగాడి మొఖానికి పట్టే స్వేద బంధువులు కలిసిపోయాయి. హృదయం పాలిపోయింది మనస్సు వ్యధతో నిండింది.

రత్తాలు ఏడుస్తున్నది. ముసలితండ్రి నిన్ననే పోయాడు: వాడు వున్నన్నాళ్ళూ గుట్టుగా గడిపాడు. ముసిలోడు పోయాడు. ఈ సమాజంలో అధరువు లేని ఆడదాని జీవితం ఎంత దుర్భరం. వయసులో వున్నది, పరువం వాడనిది, ప్రళయం వచ్చినా పతితకాలేకపోయింది రత్తాలు—అటువంటి రత్తాలును తండ్రి చచ్చి ఏడుస్తూ శ్మశానానికి వెళుతుంటే వూరిపెద్ద చూశాడు హృదయం జివ్వుమన్నట్లున్నది పాపం... ముసలివాడు పోయాడా...అంటూ ఆమెపై ఆశతో జాలిచూపు చూశాడు-అంటే ఈరోజు వచ్చాడు. వీరిగాడిని పిలిచాడు. యిటువంటి ధర్మాత్ములు ఎంతోమంది వీరిగాడి కళ్ళముందు వూరిపెద్ద కరకు హృదయంలో, మొదట హస్తాలలో నిద్రపోయి తూలిపోయాడు.

కాని వీరిగాడికి తోడు కలిగింది ఆ అవకాశం. "వీరయ్యన్నా..."అంటూ రత్తి బావురుమన్నది. నువ్వే నన్ను రక్షించాలన్నట్లున్నాయి ఆ చూపులు. వీరిగాడి హృదయం ద్రవించింది. యిక ముందు వాని ఆటలు సాగకూడదు. ఎందరి హృదయాలు పగిలిపోయాయి, ఎంతమంది పక్కలతోను, ఎన్ని కుటుంబాలు నాశనమయ్యాయి— ప్రతిఒక్కరినీ బెదిరించడమే స్త్రీ హృదయం దిగజారిపోయే ప్రతిరోజు వీరిగాడి తల వుంటుందో వుండదో ననే ఆరాటం— వీరిగాడి రక్తం వుడుకెత్తింది కాదు... సాయంత్రమే కాదు, రేపుకూడా ఆ పెద్దమనిషికి అగపడకూడదు— అంతు తేల్చాలి.... రత్తాలును కడసారి ఓదార్చి వెళ్లాడు.

వీరిగాడి రక్తం వుడికిపోతున్నది. పగలల్లా తిరిగాడు అన్నయ్యలందరికీ చెప్పాడు అందర్నీ అడిగాడు—ఎవ్వరూ ముందుకు రాలేదు—

రత్తాలు సాయంత్రం ఆ పెద్దమనిషి ఇంటికి వెళ్ళాలన్నారు. లేకపోతే ఆ గూడెం వుండదన్నారు. ఆయనతో విరోధానికి దిగలేమన్నారు—వీరిగాడు ఆవేశంలో వూగిపోయాడు.

మనిషికి ఆవేశంతో మానవత్వం నశిస్తే దానవుడవుతాడు. వుస్సూరుమంటూ గుడిసెకొచ్చాడు. రత్తాలు యింట్లో లేదు... రాక్షసుల్లాంటి వాళ్ళొచ్చి రత్తిని బలవంతంగా తీసికెళ్ళారట, ప్రక్కవాళ్ళు అచేతనులై చూశారట తమకు ఎందుకులే అని నిర్వీర్యంగా నించొన్నారట—

వీరిగాడి తల తిరిగింది తోడబుట్టింది కాకపోయినా రత్తాలు నాశనం కాకూడదు. నరనరంవుప్పొంగింది చూరులో వున్నా కొడవలి అందుకున్నాడు. అందరూ ఆశ్చర్యపోయారు — హడలిపోయారు ఆ వీధి వదిలేశాడు.

భవంతి మూడంతస్తుల భవంతిలో ఏమూల జరుగుతున్నదో ఒక అనామక అమాయకురాలికి అన్యాయం వాడని పరువం పశుబలికి ఆహుతి అవుతున్నట్లుగా అంతటా నిశ్శబ్దం, నిబిడాంధకారం.

[సశేషం]


## జ్యోతిష విజ్ఞాన పత్రిక

మూడు మాసములకు ఒక పత్రిక వెలువడును ఇందు జ్యోతిష విషయములు ముఖ్యమైనవి. సుప్రసిద్ధ జ్యోతిష పండితులచే విపులముగా అందరకు తెలియునట్లు జాతక విమర్శలతోను సాముద్రిక, ధర్మ విషయక వ్యాసములతోను ప్రకటింపబడును. సాధారణ సాలు చందా రు 3-00.

సంపాదకుడు .

శ్రీ మధుర కృష్ణమూర్తిశాస్త్రి

గుండువారివీధి రాజమండ్రి అని వ్రాసినచో బడయగలరు.